క్లుప్తంగా

జూన్ 3 నుంచి భూ భారతి రెవెన్యూ సదస్సులు

మోత్కూరు : మండలంలో జూన్ 3 నుంచి 18వ తేదీ వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ పి.జ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3న పాటిమట్ల, 4న అనాజీపురం, 5న కొండగడప, 6న బుజిలాపురం, 9న మోత్కూరు, 10న ముశిపట్ల, 11న సదర్శాపురం, 12న పనకబండ, 13న దాచారం, 16న పాలడుగు, 17న దత్తప్పగూడెం, 18న పాడిచేడు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

బొమ్మలరామారంలో..

బొమ్మలరామారం : మండలంలో జూన్ 3నుంచి భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 3న హాజీపూర్, మైసిరెడ్డిపల్లిలో, 4న మునీరాబాద్, బండకాడిపల్లి, 5న మేడిపల్లి, మైలారం, 9న జలాల్‌పూర్, యావపూర్, 10న సోలిపేట్, ప్యారారం. 11న తిర్మలగిరి, మల్యాల, 12న తిమ్మాపూర్, 13న పెద్దపర్వతాపూర్,రంగాపూర్, 16న సోమాజిపల్లి, బోయిన్‌పల్లి, 17న రామలింగంపల్లి, తూంకుంట, 18న నాగినేనిపల్లి, బొమ్మలరామారం, 19న చీకటిమామిడి, 20న మర్యాల గ్రామాల్లో సదస్సులు జరుగనున్నట్లు తెలిపారు.

భూదాన్‌పోచంపల్లిలో..

భూదాన్‌పోచంపల్లి : మండలంలో జూన్ 3నుంచి 17వ తేదీ వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ పి. శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 3న మెహర్‌నగర్, జగత్‌పల్లి, 4న రేవనపల్లి, జలాల్‌పురం, 5న జిబ్లక్‌పల్లి, పెద్దరావులపల్లి, 6న కప్రాయిపల్లి, హైదర్‌పూర్, 9న కనుముకుల, అలీనగర్, 10న దంతూర్, గౌస్‌కొండ, 11న ఇంద్రియాల, జూలూరు, 12న ముక్తాపూర్, అబ్దుల్లానగర్, ధర్మారెడ్డిపల్లి, 13న పిలాయిపల్లి, భీమనపల్లి, 16న దేశ్‌ముఖి, వంకమామిడి, 17న పోచంపల్లి, రాంలింగంపల్లి గ్రామాల్లో సదస్సులు ఉంటాయని తెలిపారు.

బాధ్యతల స్వీకరణ

అడ్డగూడూరు : అడ్డగూడూరు ఎస్ఐగా వెంకట్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ నాగరాజు హైదరాబాద్‌లోని మీర్‌పేటకు బదిలీ అయ్యారు.

ఎస్ఐ నాగరాజుకు సన్మానం

మోత్కూరు : బదిలీపై వెళ్తున్న అడ్డగూడూరు ఎస్ఐ నాగరాజును శుక్రవారం మోత్కూరు షటిల్ క్లబ్ సభ్యులు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో షటిల్ క్లబ్ అధ్యక్షుడు వెలిమినేటి జహంగీర్, కార్యదర్శి మద్ది సోమేశ్వర్, బరిగల రామచంద్రు, పోచం సోమయ్య, మర్రి అనిల్‌కుమార్, నరసింహ పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి అందజేత

భువనగిరి : మండలంలోని అనాజీపురం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని శుక్రవారం సామాజిక వేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు క్రీడా సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో బాత్కా అశోక్, అరవింద్, రఫీక్, నవీన్,ఇంద్రయ్య, వెంకటేష్, బాలకృష్ణ, కోచ్ ఆంజనేయులు,శ్రీశైలం పాల్గొన్నారు.

పాఠశాలను అప్‌గ్రేడ్ చేయాలని తీర్మానం

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పాఠశాలను అప్‌గ్రేడ్ చేయాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీసీ చైర్మన్ ప బ్బు అరుణ, మాజీ సర్పంచ్ మరిపల్లి యాదయ్య, మాజీ ఎంపీటీసీ నర్సయ్య, వెంకటరెడ్డి, ఎడ్ల భగవంత్, సింగిరెడ్డి నరసింహారెడ్డి, రాజ్‌కుమార్, వెంకటేషం, ఉప్పలయ్య, మత్స్యగిరి, నాందేవ్, ప్రధానోపాధ్యాయులు కమలాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటగిరి పాల్గొన్నారు.

బైక్‌ను ఢీ కొట్టిన బస్సు.. ఇద్దరికి గాయాలు

భువనగిరిటౌన్ : ఆర్టీసీ బస్సు రాగ్ రూట్‌లో వచ్చి బైక్‌ను ఢీ కొట్టిన ఘటన శుక్రవారం భువనగిరి పట్టణంలోని హైదరాబాద్‌లో చౌరస్తా సమీపంలో జరిగింది. వివరాల ప్రకారం.. పట్టణంలోని జలీల్‌పురాకు చెందిన సయ్యద్ ఇస్మాయిల్, అనాస్ ఆఫ్జల్‌లు బైక్‌పై భువనగిరి నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్నారు. ఇదే క్రమంలో రాంగ్‌రూట్‌లో వస్తున్న జనగాం డిపోకు చెందిన బస్సు బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై ఉన్న ఇద్దరు వ్యక్తులకు గాయాలవగా స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఈ ఘటనపై ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

ఉత్సవాలకు ముస్తాబు

ఆలేరు : పట్టణంలోని శ్రీ కనకదుర్గా దేవి ఆలయం వార్షిక ఉత్సవాలకు ముస్తాబైంది. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలకరించారు. జూన్ 4,5,6 తేదీల్లో జరుగనున్న ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ కొలుపుల హరినాథ్ తెలిపారు.



విద్యుత్ దీపాల వెలుగులో ఆలయం

పునాది దాటని గ్రంథాలయ భవనం

గుండాల : మండల కేంద్రంలో ని ర్మించ తలపెట్టిన గ్రంథాలయ భవనం నిర్మాణం పనులు పునాది దశలోనే నిలిచి పోయాయి. అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో నిర్మాణం పనులు ముందుకు సాగడం లేదు. గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి ఆర్ఆర్ఆర్ఎల్ఎం నుంచి రూ.50 లక్షల నిధులు మంజూరయ్యాయి. దీంతో జనవరిలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన చేసి ఐదు నెలలు గడుస్తున్నా పనులు మాత్రం పునాది దశలోనే ఉన్నాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే పనులు వేగవంతం కావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భవనాన్ని త్వరగా నిర్మించాలని పలువురు కోరుతున్నారు.



పిల్లర్ల దశలోనే నిలిచిన నిర్మాణ పనులు

నడిరోడ్డుపై విద్యుత్ స్తంభం

అడ్డగూడూరు : శాఖల మధ్య సమన్వయ లోపం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా మండల కేంద్రంలోని ఓ వీధి మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభం ఉన్న తొలగించకుండానే సీసీరోడ్డు వేశారు. మండల కేంద్రంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కార్యాలయం నుంచి గ్రామ పంచాయతీకి వెళ్లే మార్గం మధ్యలో ఇటీవల సీసీరోడ్డు వేశారు. కానీ వీధి మధ్యలో విద్యుత్ స్తంభాన్ని తొలగించకుండానే సీసీ రోడ్డు వేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు వేసే ముందు విద్యుత్ స్తంభాలను పక్కకు జరిపి ప్రణాళిక బద్ధంగా పనులను చేపట్టాలి. కానీ పంచాయతీ, విద్యుత్ అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా స్తంభాన్ని పక్కకు జరపకుండా అలాగే ఉంచి సీసీ రోడ్డు వేశారని పలువురు ఆరోపిస్తున్నారు. విద్యుత్ స్తంభాన్ని పక్కకు మార్చాలని విన్నవించిన ఎవరూ పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నడిరోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాన్ని పక్కకు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.



అడ్డగూడూరులో సీసీరోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభం

పీఎం మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

భువనగిరి : కేంద్ర ప్రభుత్వం పంటలకు మద్దతు ధర పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని వినాయక చౌరస్తా వద్ద బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, తాడూరి బాల శంకర్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పట్నం శ్రీనివాస్, శ్యాంసుందర్‌రెడ్డి, నాయకులు ఉమాశంకర్, బోర్ర రాకేష్, విజయభాస్కర్‌రెడ్డి, చందుపట్ల వెంకటేశ్వరరావు, ఏట్టయ్య, సతీష్‌రెడ్డి, ఉపేందర్, శ్రీశైలం, కృష్ణాచారి పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామ చౌరస్తాలో భారత ప్రధాని నరేంద్రమోదీ చిత్ర పటానికి బీజేపీ మండల అధ్యక్షుడు గూడె మధుసూదన్ ఆధ్వర్యంలో శుక్రవారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలోబీజేపీ జిల్లా నాయకుడు , మండల ఇన్‌చార్జ్ ఏనుగు జితేందర్‌రెడ్డి, నాయకులు అండెం సుధాకర్‌రెడ్డి, భీమిడి తిరుమల్‌రెడ్డి, చింతల నర్సిరెడ్డి, ఇట్టబోయిన అంజయ్య, బండారి నరేష్, నల్లపోగుల వెంకన్న, కడంచి సైదులు, కడెం కిరణ్, శ్రీధర్, నరేందర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): కేంద్ర ప్రభుత్వం పంటలకు మద్దతు ధర పెంచడంపై హర్షం వ్యక్తం బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, బీజేపీ రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం, బొట్టు అబ్బయ్య, తుమ్మల మురళీధర్‌రెడ్డి, జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, బండారు సత్యనారాయణ, నాయకులు రాగటి మత్స్యగిరి, లోడి వెంకటయ్య, గాదెగాని కృష్ణమూర్తి, బండారి సాయి, గుర్రం చైతన్య పాల్గొన్నారు.



భువనగిరి : మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు



మోత్కూరు : మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



ఆత్మకూర్(ఎం)లో..

జిల్లా సమస్యలపై సీఎంకు విన్నవిస్తాం : గోద శ్రీరాములు

ఆత్మకూరు(ఎం): జూన్ 6న జిల్లా పర్యటనకు వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి జిల్లాలో నెలకొన్న సమస్యలు తీసుకెళ్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు తెలిపారు. శుక్రవారం ఆత్మకూర్ (ఎం) మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మూసీ ప్రక్షాళనకు నిధులు కేటాయించినప్పటికీ ఇంతవరకు పనులు ప్రారంభించలేదన్నారు.భువనగిరి నుంచి అడ్డగూడూరు మండలం వరకు సాగునీరు అందించే బూనాదిగాని కాల్వను అసంపూర్తిగా వదిలేశారని పేర్కొన్నారు. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధికి కమిటీ వేసి పెండింగ్ పనులు పూర్తి చేయాలని, కొండ కింద ఘాట్ రోడ్డును తొలగించి వ్యాపారాలు నిర్వహించుకునేలా చూడాలని, మెడికల్ కాలేజీ ఎక్కడ ఏర్పాటు చేస్తారు తదితర సమస్యలపై ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేస్తామని చెప్పారు. ఆయన వెంట సీపీఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు ఉప్పల ముత్యాలు, పాశికంటి లక్ష్మీనర్సయ్య, యాస బుచ్చిరెడ్డి, సుల్తాన్ పురుషోత్తం, జక్క దయాకర్‌రెడ్డి, సోలిపురం లింగారెడ్డి, గుర్రం రాజమణి ఉన్నారు.

ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

భువనగిరిటౌన్ : ఉద్యమకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ కారర్యాలయంలో పరిపాలన అధికారి ఏట జగన్. మోహన్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిష్టాఫర్, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి బాకారం లావణ్య , కొండాపురం శ్రీనివాస్ గాజుల యాదగిరి, రత్నపురం పద్మక్క, గంధమల్ల శ్రీనివాస్, కిరణ్, పిట్టల విజయలక్ష్మి, రామచంద్ర, గంగాధర్, సత్తయ్య పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

మోత్కూరు : మోత్కూరు పట్టణానికి చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి చెక్కులను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు అవిశెట్టి అవిలుమల్లు, మార్కెట్ డైరెక్టర్ ఎండీ.సమీర్, మాజీ సర్పంచ్ తండ సత్తయ్య, చేతరాశి వీరస్వామి, నాయకులు బుషిపాక నర్సింహ, కారుపోతుల వెంకన్న గౌడ్, బత్తిని శేఖర్, కారుపోతుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

తొలగిన మురుగు.. పారిశుద్ధ్యం మెరుగు



మురుగు నీటిని తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

సాక్షి ఎఫెక్ట్..

మోటకొండూర్ : మండల కేంద్రంలో మురుగు నీరు పేరుకుపోయి అధ్వానంగా తయారైంది. దీనిపై సాక్షి దినపత్రికలో శుక్రవారం 'పారిశుద్ధ్యం.. అస్తవ్యస్తం'అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మోటకొండూర్ పెద్ద చెరువు వద్ద పేరుకుపోయిన మురుగును నీటిని తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎంపీఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య స మస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

కార్మిక సమస్యలపై ఐక్యంగా ఉద్యమించాలి



మోత్కూరు : సీఐటీయూ జెండా ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

మోత్కూరు : సమస్యల పరిష్కారానికి కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని సీఐటీయూ మండల కన్వీనర్ సాము శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ సహాయ కార్యదర్శి కూరెళ్ల నర్సింహ, పట్టణ అధ్యక్షులు ఎస్.కె.శ్రీను, ఉపాధ్యక్షుడు కందుకూరి నర్సింహ, నాయకులు కూరెళ్ల శ్రీశైలం, చామకూరి వెంకన్న, అన్నెపు శ్రీరాములు, రేఖ, మల్లమ్మ, జీవిత, స్వప్న, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో శుక్రవారం సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల, పట్టణ కన్వీనర్లు మంచాల మధు, వడ్డేపల్లి యాదగిరిలు సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రమను దోచుకుంటున్న పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా, కార్మికుల పక్షాన సీఐటీయూ ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, నాయకులు బుగ్గ లక్ష్మయ్య, రజనీకాంత్, సత్తయ్య, రాంరెడ్డి, కృష్ణారెడ్డి, సురేశ్, బాలయ్య, మధుసూదన్, అంజయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అండ సీఐటీయూ జెండా

వలిగొండ : కార్మికులకు అండగా సీఐటీయూ జెండా ఉంటుందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్ అన్నారు. సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల పోరాడి సాధించుకున్న చట్టాలను అధికారంలో ఉన్న పాలకవర్గాలు నిర్వీర్యం చేస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు మల్లేశం, కొండె నరసింహ, రాములు, ఎదవల్లి ఎల్లమయ్య, జంగయ్య, నరసింహ, వీరస్వామి, ఎల్లయ్య, తాళ్ల సత్తయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గొప్ప సంఘసంస్కర్త అహల్యాబాయి హోల్కర్

ఆలేరు: మహిళలు సమర్థవంతంగా పరిపాలన చేయగలరని నిరూపించిన గొప్ప సంఘసంస్కర్త రాణి అహల్యాబాయి హోల్కర్ అని పలువురు బీజే పీ నాయకులు అన్నారు. అహల్యాబాయి హోల్కర్ త్రిశతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆలేరు పట్టణంలోని దుర్గామాత ఆలయంలో మహాహారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కామిటికారి కృష్ణ, వడ్డేమాన్ నరేందర్, చింతకింది కీర్తి, తునికి దశరథ, సుంకరి సృజన్, చిలువేరు నర్సింహ్మరెడ్డి, సముద్రాల శ్రీనివాస్, పగడాల శ్రీనివాస్,రచ్చ శైలజ పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

తుర్కపల్లి : సీఎం సభను విజయవంతం చేయాలని రంగారెడ్డి జిల్లాల మదర్ డెయిరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జీఎంఆర్ వెంచర్ లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సుంకరి శెట్టయ్య, చాడ భాస్కర్ రెడ్డి, రాజయ్య, రాజ రాం నాయక్, భాస్కర్ నాయక్, హనుమంతు రెడ్డి, ధర్మనాయక్, వెంకటేష్, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ఆలేరు: సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని ఆలేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కొండల్‌రావు అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణంలోని అతిథిగృహం వద్ద సైబర్ నేరాలు, ఆన్‌లైన్ గేమ్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన వెంట ఎస్ఐ రజినీకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మోదీపై సీఎం చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

గుండాల : ప్రధాని మోదీపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు పింగళి విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ పీఎం నరేంద్ర మోదీపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, సురేష్, నాగిరెడ్డి, శ్రీకాంత్, మచ్చ వివాకర్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవాఖానా ఎంఎల్‌హెచ్‌పీకి మెమో జారీ

సాక్షి ఎఫెక్ట్..

ఆత్మకూరు(ఎం): మండలంలోని కప్రాయపల్లిలో పల్లె దవాఖాన తెరుచుకోకపోవడంపై శుక్రవారం సాక్షి దినపత్రికలో 'తెరుచుకోని పల్లె దవాఖాన'అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. డీఎంహెచ్ఓ మనోహర్ ఆదేశాల మేరకు మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ పల్లె దవాఖాన ఎంఎల్‌హెచ్‌పీ వాణికి మెమో జారీ చేశారు. సబ్ సెంటర్ పరిధిలోని రహీంఖాన్‌పేటలో టీ కాలు వేసే కార్యక్రమంలో ఉన్నామని, ఆశ కార్యకర్త సమయానికి సబ్ సెంటర్‌ను తీయలేక పోయిందని, ఇక ముందు అలా జరుగకుండా చూస్తానని వాణి సమాధానం ఇచ్చినట్లు సమాచారం.

ఆలేరు అభివృద్ధి బీర్ల అయిలయ్య ఘనతే

తుర్కపల్లి: ఆలేరు అభివృద్ధి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఘనతేనని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గ ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న గంధమల్ల రిజర్వాయర్‌కు ప్రభుత్వ విప్ అయిలయ్య వల్లే మోక్షం కలగబోతుందన్నారు. గంధమల్ల రిజర్వాయర్, ఇంటిగ్రేటెడ్ స్కూల్, మెడికల్ కాలేజీ, వేద పాఠశాల అభివృద్ధి, రోడ్ల అభివృద్ధి, కల్వర్టులు, బ్రిడ్జిలు, మార్కెట్ యార్డు గోదాములు, వేరహౌస్‌ల నిర్మాణ పనులకు రూ.1,500 కోట్లు మంజూరు చేయించిన ఘనత అయిలయ్యకే దక్కుతుందన్నారు.

సదస్సును జయప్రదం చేయాలి

భువనగిరి : భువనగిరిలో జూన్ 4న నిర్వహించనున్న గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం మండల సదస్సును జయప్రదం చేయాలని జీఎంపీఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు దేవునూరి బాలయ్య , పాక జహంగీర్ కోరారు. శుక్రవారం మండలంలోని ఎర్రంబెల్లి, నాగిరెడ్డిపల్లి, సమాత్‌పల్లి, అనాజీపురం గ్రామాల్లో సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సభ్యులు స్వామి యాదవ్, సత్తయ్య యాదవ్, జంగయ్య, కృష్ణ, వెంకటేష్,ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలి

- డీఈఓ సత్యనారాయణ

భువనగిరి : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి సాధించేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈఓ సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ క ళాశాల ఆవరణంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రాయగిరిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు బోధన రూపంలో అందించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్సు ఇన్‌చార్జ్‌లు సంయుక్తారాణి, రవికుమార్, ఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఈఓ సత్యనారాయణ

విత్తనాల దుకాణం ఎదుట రైతు ఆందోళన

- నకిలీ సీడ్స్ విక్రయించారని ఆరోపణ

భువనగిరిటౌన్ : భువనగిరిలో నకిలీ విత్తనాల కలకలం సృష్టించాయి. భువనగిరి మండలం చందుపట్ల గ్రామానికి చెందిన మల్లారెడ్డి అనే రైతు వరి విత్తనాలను భువనగిరిలో ఓ ఎరువుల దుకాణంలో కొనుగోలు చేశాడు. నాలుగు రోజులైనా విత్తనాలు మొలక రాకపోవడంతో దుకాణానికి వచ్చి ఆందోళన చేశాడు. దీంతో దుకాణాదారుడు వేరే కంపెనీకి సంబంధించిన నాలుగు బస్తాలు ఇచ్చి సర్ది చెప్పాడు. ఈ విషయాన్ని రైతు వ్యవసాయాధికారులకు సమాచారం అందించాడు.

ఎస్ఓటీ, వ్యవసాయాధికారుల తనిఖీ

జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ బాబు ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ అధికారులు భువనగిరిలోని రంగ ప్రవీణ్ ఫర్టిలైజర్ సీడ్స్ దుకాణాన్ని శుక్రవారం తనిఖీ చేసినట్లు భువనగిరి మండల వ్యవసాయ అధికారి మల్లేశ్ అన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, విక్రయాలు చేస్తే సంబంధిత డీలర్ల లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించినట్లు చెప్పారు.

నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

మోత్కూరు : విత్తన దుకాణదారులు రైతులకు నాణ్యమైన విత్తనాలు విక్రయించాలని ఏఓ వడ్డేమాన్ కీర్తి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని ఎరువుల దుకాణాలన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసిన వెంటనే రసీదులు తీసుకోవాలన్నారు. పంట కాలం పూర్తయ్యే వరకు రసీదులను రైతులు భద్రపరచుకోవాలన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు లైసెన్స్‌డ్ డీలర్ షాపుల వద్దనే కొనుగోలు చేయాలన్నారు. ఆమె వెంట ఏఈఓలు ఉన్నారు.



భువనగిరిటౌన్: దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న ఏఓ, ఎస్ఓటీ పోలీసుల

ముగిసిన వేసవి సంగీత నృత్య శిక్షణ శిబిరం



నృత్యాలు చేస్తున్న చిన్నారులు



సంగీత నృత్య శిక్షణ పూర్తి చేసుకున్న చిన్నారులతో ఇన్‌చార్జ్ ఎస్ఐ జగన్

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో కూచిపూడి రిథం సొసైటీ ఆధ్వర్యంలో చిన్నారులకు నిర్వహించిన వేసవి సంగీత నృత్య శిక్షణ శిబిరం శుక్రవారం ముగిసింది. మెరుగు మల్కయ్య జ్ఞాపకార్థం వారి కుమారుల సహకారంతో చిన్నారుల నృత్య, సంగీత సాంస్కృతిక పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ కళారూపాలను ప్రదర్శించి అలరించారు. అనంతరం ప్రతిభ కనబర్చిన చిన్నారులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎస్ఐ జగన్, మెరుగు బాలకృష్ణ యాదవ్, డ్యాన్స్ మాస్టర్ నారమల్ల శివ ప్రసాద్, శ్రీసరస్వతీ విద్యామందిర్ హైస్కూల్ ప్రిన్సిపల్ నామని భాస్కర్, కె. దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఈ–శ్రమ్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలి

ఆలేరు: ఈ–శ్రమ్ గుర్తింపు కార్డుకు ఆన్‌లైన్ డెలివరీ సంస్థలో పని చేసే వారు దరఖాస్తు చేసుకోవాలని ఆలేరు బీడీ కార్మిక సంక్షేమ ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నిఖిలయాదవ్ తెలిపారు . శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, ఈ కామ్ ఎక్స్‌ప్రెస్ తదితర సంస్థల్లో పని చేసే 18–60ఏళ్ల వయసు ఉన్న వారు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ–శ్రమ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ వివరాలను దరఖాస్తులో తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.

నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టిపెట్టాలి

యాదగిరిగుట్ట: మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవితలపై ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విమర్శలు చేయడం మానుకొని ఆలేరు నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పెద్దల మెప్పు పొందేందుకు బీర్ల ఐలయ్య నిత్యం కేసీఆర్, కేటీఆర్, కవితలపై అసత్య ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో నాయకులు గునగంటి బాబురావుగౌడ్, శారాజీ రాజేష్ ఉన్నారు.

బస్సు సర్వీస్ ప్రారంభించాలని వినతి

వలిగొండ : మండలంలోని కెర్చుపల్లికి ఆర్టీసీ బస్సు సర్వీస్‌ను పునః ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మాజీ సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం యాదగిరిగుట్ట డిపో మేనేజర్ ఆనంద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బంగారం జంగయ్య, నర్సింహ, చిన్నమ్మ, అంజమ్మ, చంద్రకళ, నిఖిల్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వెల్వర్తి పీహెచ్‌సీకి స్వతంత్ర హోదా కల్పించాలి

వలిగొండ : మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్వతంత్ర హోదా కల్పించాలని, ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా వైద్యాధికారి కార్యాలయ అధికారి అంజయ్యకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఈర్లపల్లి ముత్యాలు, కలుకూరి ముత్యాలు, వేముల అమరేందర్, వేముల నాగరాజు,మచ్చ భాస్కర్ తదితరులు ఉన్నారు.

జూదం స్థావరంపై పోలీసుల దాడి

మోత్కూర్ : మోత్కూరు చెరువుకట్ట ప్రాంతంలోని ఓ ఇంటిలో జూదం ఆడుతున్నట్లు సమాచారం రావడంతో శుక్రవారం స్థానిక పోలీసులు దాడులు చేశారు. ఈమేరకు ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకోగా.. ఒకరు పరారీలో ఉన్నారు. పట్టుబడ్డ వారి నుంచి 8 సెల్‌ఫోన్లు, రూ.32వేల నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ప్రొబెషనరీ ఎస్ఐ నోయల్‌రాజ్ తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

రాజాపేట: మండలంలోని కాల్వపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన వేల్పుల మల్లయ్య మృతి చెందాడు. శుక్రవారం గ్రామానికి చెందిన ఇంజ నర్సయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఇంజ నరేష్ రూ. 5వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో కల్లెం పాండు, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఇంజ మహేష్, ఇంజ శ్రీరాములు, నాగయ్య, బాబు, నరేష్, వినోద్ పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన పాలడుగు యాదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలి కుటుంబానికి గ్రామానికి చెందిన పలువురు యువకులు రూ.27,300ల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.రవికుమార్, బి.స్వామి, బి.యాదయ్య, శివ, నరేష్, సాయి, స్వామి, నవీన్, నర్సింహ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

అడ్డూగూడూరు : విద్యాదాఘాతంతో ఎద్దు మృతి చెందిన సంఘటన అడ్డగూడూరు మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల పరప్రకారం..స్న లక్ష్మీదేవికాల్వా గ్రామానికి వెంకన్నకు చెందిన పొలంలో మేత మేస్తుండగా ఎద్దు సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్‌వైర్ తగిలి షాక్‌కు గురైంది. దీంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది.